అన్నమయ్య సంకీర్తన మహతి

సంగీత కూర్పు

గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్



దిక్కు నీవే జీవులకు దేవసింహమా
తెక్కుల గద్దియ మీది దేవసింహమా ॥ । దిక్కు ।

ఆ రూపమునకే హరి నేను మొక్కెదను
చేరి విభీషణుని శరణాగతుడని చేకొని సరి గాచితివి ॥
। ఆరూపము ।

ఎంత మోహమోగాని ఇతడు నీ మీదను
సంతతము పాయ కిటు సరుస నున్నాడు ॥ । ఎంత ।

మాధవా భూధవా మదన జనక
సాధురక్షణచతుర శరణు శరణు ॥ । మాధవా ।

నమో నమో దానవవినాశ చక్రమా
సమర విజయమైన సర్వేశు చక్రమా ॥ । నమో ।

జ్ఞానయజ్ఞ మీగతి మోక్ష సాధనము
నానార్థములు నిన్నే నడపె మా గురుడు ॥ । జ్ఞాన ।

మునుల తపము నదె మూలభూతి యదె
వనజాక్షుడె గతి వలసినను ॥ । మునుల ।

ప్రచురణ
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
2004

అన్నమయ్య సంకీర్తన మహతి

(స్వర సహితం)

M B S Sastry
AB 12

స్వరకర్త
''అన్నమాచార్య సంకీర్తనా మహతి''
గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్
అన్నమాచార్య ప్రాజెక్టు నిలయ గాయకులు

ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.
2004

ANNAMAYYA SANKEERTHANA MAHATI

(A collection of Annamacharya's Compositions with musical Notation)

Set to Music by
G. Bala Krishna Prasad

T.T.D. Religious Publications Series No :

First Edition : 2004

Copies : 2000

© All Rights Reserved

Published by
Sri Ajeya Kallam, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati.

ముందు మాట

తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీ వేంకటేశ్వర దివ్యతత్త్వ ప్రచారంలో భాగంగా శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలు దేశవ్యాప్తంచేసే బృహద్యజ్ఞం ఆరంభమై 50 సం॥ దాటింది. పాతికేళ్ళ క్రితం వరకూ జరిగిన కార్యక్రమాలు ప్రధానంగా సాహితీరంగంలోని వారికి, కొంతవరకు శాస్త్రీయ సంగీతరంగం వారికి ఉపకరించినవి. తాళ్ళపాక కవుల సంపూర్ణ సాహిత్యాన్ని దేశంలోని జనసామాన్యం హృదయాంతరాలలో సుప్రతిష్ఠితం చేసే సత్సంకల్పంతో 1978వ సం॥ డిసెంబర్ మాసంలో తి.తి.దేవస్థానంవారు ''అన్నమాచార్య ప్రాజెక్ట్''ను నెలకొల్పడం జరిగింది. అచిర కాలంలోనే తాళ్ళపాకవారి సాహిత్యం - ప్రధానంగా అన్నమాచార్య సంకీర్తనలు - ఆంధ్రదేశంలోని వాడ వాడలా మాత్రమేకాక రాష్ట్రేతర ప్రాంతాలలోనూ, విదేశాలలో సైతం మారు మ్రోగేలా చెయ్యడంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ కీలక పాత్ర వహించింది.

రజతోత్సవం జరుపుకొని దూసుకొనిపోతున్న అన్నమాచార్య ప్రాజెక్ట్ ద్వారా దేశంలోని మహాకళాకారులచేత సుమారు 800 సంకీర్తనలకు సంగీతం సమకూర్పజేసి, పాడించి ఆడియో క్యాసెట్లు, సి.డి.ల ద్వారా ప్రపంచవ్యాప్తం చేయగలిగాము. వందలాది సంకీర్తనలను స్వరలిపి (Musical Notation) సహా తెలుగు, తమిళ భాషలలో పుస్తకాలుగా ప్రచురించాము. దేశ విదేశాలలో కేవలం ప్రాజెక్ట్ కళాకారులతో 25వేల సంకీర్తనల కచేరీలు (హరికథలతో సహా) నిర్వహించాము. ఉపకార వేతనాలతో ఎంతోమంది సాహితీపరులు పరిశోధించిన అమూల్యాంశాలను ప్రచురించాము. ఈనాడు ప్రతినోటా అన్నమయ్య సంకీర్తనలు నర్తనమాడటం వెనుక అన్నమాచార్య ప్రాజెక్ట్ పాత్ర ఎవరూ విస్మరించలేనిది. తగిన శాస్త్రీయ సంగీత నేపథ్యంతో అన్ని రంగాలలోనూ పరిశ్రమిస్తూ గాయకుడుగా, స్వరకర్తగా, అధ్యాపకులుగా ప్రాజెక్ట్‌లో 25 సం॥ లుగా ఉద్యోగం నిర్వహిస్తూ ప్రసిద్ధికెక్కిన **శ్రీ బాలకృష్ణ ప్రసాద్** గారు స్వరపరచిన సంకీర్తనల సంపుటి ఈ ''**అన్నమయ్య సంకీర్తన మహతి**''. ఈ పుస్తకానికి సంకలనకర్తయైన ప్రాజెక్ట్ డైరెక్టర్ **డా॥ మేడసాని మోహన్**, M.A., Ph.D.. గారిని, బాలకృష్ణప్రసాద్ గారిని అభినందిస్తూ; మీ సహకారంతో మున్ముందు మరింతగా అన్నమయ్య సారస్వత సేవ చేయగలమని విన్నవిస్తూ - శలవు.

తేదీ : 15-12-2003

అజేయ కల్లం, ఐ.ఎ.యస్.,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

మా మాట

వినా వేంకటేశం న నాథో న నాథః
సదా వేంకటేశం స్మరామి స్మరామి।
హరే వేంకటేశ ప్రసీద ప్రసీద
ప్రియం వేంకటేశ ప్రయచ్ఛ ప్రయచ్ఛ ॥

పై శ్లోకానికి గల అర్థాన్ని సార్థకం చేస్తూ జీవనం గడిపిన మహాభక్తుడు శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యులు. అందుకు సాక్ష్యంగా 32 వేల దివ్య సంకీర్తనలు వెలయించాడు. వెలకట్ట సాధ్యం గాని ఆ సంకీర్తనలలో కారణాంతరాల వల్ల సగానికి పైబడి పోగొట్టుకొన్నా మిగిలిన సంకీర్తనలతోబాటు పెద తిరుమలాచార్యుల (కుమారుడు) చిన తిరుమలాచార్యుల (మనుమడు) సంకీర్తనలు, తాళ్ళపాక కవుల ఇతర సాహిత్య సర్వస్వాన్ని వెలుగులోకి తెచ్చి ప్రచారం చెయ్యడానికి తిరుమల తిరుపతి దేవస్థానముల యాజమాన్యం ''**అన్నమాచార్య ప్రాజెక్టు**''ను నెలకొలిపింది - 1978వ సంవత్సరం డిశంబర్ మాసంలో.

ఇది అన్నమాచార్య ప్రాజెక్ట్ రజతోత్సవ సంవత్సరం. ఈ 25 సంవత్సరాలుగా తాళ్ళపాకవారి సాహిత్య సంకీర్తన ప్రచారం అనితర సాధ్యమైన రీతిలో సాగింది. ఈనాడు ఇంటింటా అన్నమయ్య పాట మార్మోగటం వెనుక అన్నమాచార్య ప్రాజెక్టు పాత్ర చిరస్మరణీయమైనది. దేశమంతటా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన మా ప్రాజెక్టు కళాకారుల కృషి ప్రాజెక్టుకి చక్కని గుర్తింపు తెచ్చింది. అందున ప్రాజెక్టుతో అవినాభావ సంబంధంతో ఎదిగి జగద్విఖ్యాతులైన మేటి కళాకారులు శ్రీ బాలకృష్ణ ప్రసాద్ గారి కృషి ఎందరో ప్రముఖ సంగీత విద్వాంసుల, సంకీర్తన ప్రియుల అభినందనలకు పాత్రమై మరెందరెందరో వర్ధమాన కళాకారులకు ఆదర్శప్రాయమైనది. అన్నమాచార్య ప్రాజెక్టుతో బాటుగా, ప్రాజెక్టులోని ఒక సీనియర్ కళాకారునిగా రజతోత్సవ సంవత్సరంలో ఉద్యోగం నిర్వహిస్తున్న బాలకృష్ణ ప్రసాద్‌గారు దేశ విదేశాలలో వేలాది సంగీత సభలు నిర్వహించి వందలాది అన్నమాచార్య సంకీర్తనలను శాస్త్రీయ, లలిత, జానపద సంగీత రీతులలో గానంచేసి తనదైన ఒక ప్రత్యేక ''**బాణి**'' (ఒరవడి)ని సుప్రతిష్ఠితం చేశారు. తమ ప్రధాన సంగీత గురువుగారైన శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగారి వద్ద నేర్చి, గ్రహించిన సంగీత జ్ఞానంతోను, తమ ఇతర గురువులైన శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, శ్రీ డి.పశుపతిగారల సంగీత రీతుల ప్రభావంతో సుమారు 350 సంకీర్తనలకు సంగీతం సమకూర్చి, భక్త, సంగీత లోకానికి అందించి, మన్నన పొందిన ప్రతిభాశాలి. ''**సంకీర్తన యజ్ఞం**'' ప్రక్రియను ఆవిష్కరించి ఇప్పటికి 4 యజ్ఞాలను దిగ్విజయంగా నిర్వహించారు. దేశంలోని అనేక ప్రాంతాలలో పలువురు సంగీత గాయకులు శ్రీప్రసాద్ గారు సంగీతం కూర్చిన సంకీర్తనలను ప్రామాణికంగా భావించడం కద్దు. స్వయంగా వాగ్గేయ కారులైన శ్రీ బాలకృష్ణప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌లో ఉద్యోగం నిర్వహించడంలో కూడా ఇది రజతోత్సవ (25 సం॥) సంవత్సరం కావడం మాకు మరింత ముదావహం.

సంకీర్తనల ప్రచార కార్యకలాపాలలో తమ సంపూర్ణ సహాయ సహకారాలతో ఎంతో ప్రోత్సహిస్తున్న మా తి.తి.దే. శ్రీకార్యనిర్వహణాధికారియైన శ్రీ **అజేయ కల్లం, ఐ.ఎ.యస్.**, గారి నేతృత్వంలో ముందు ముందు అనేక ప్రత్యేక కార్యక్రమాలతో అన్నమాచార్య ప్రాజెక్ట్‌కు మరిన్ని వన్నెలు దిద్దగలమని విన్నవించుకుంటున్నాము.

డా॥ మేడసాని మోహన్, ఎం.ఎ., పి.హెచ్.డి
డైరెక్టర్
అన్నమాచార్య ప్రాజెక్ట్

తే: 1 - 12 -2003

వినతి

అన్నమాచార్య ప్రాజెక్టు ఆవిర్భవించి నేటికి 25 సంవత్సరాలు అయింది. ప్రాజెక్టుతోబాటు ''ప్రాజెక్టు నిలయ గాత్ర సంగీత కళాకారుడు''గా నాకూ 25 సం॥ నిండినవి. వేదసారము, మంత్రతుల్యములునైన శ్రీమాన్ అన్నమాచార్య సంకీర్తనలను ఇంతకాలము గానం చేస్తున్న నా జిహ్వ, నా జీవితమూ ధన్యత నందినవి. నాకు దక్కిన ఈ మహాభాగ్యానికి కారణభూతులైన మహనీయులు నన్ను గన్న నా తల్లిదండ్రులకు నా సాష్టాంగ ప్రణామాలు. తల్లిదండ్రులు పునాది వేసిన సంగీత కళను ఎంతో వృద్ధిచేసి నన్నొక కళాకారుడుగా తీర్చి దిద్దిన సద్గురువులు ''**నాదయోగి**'' శ్రీమాన్ **నేదునూరి కృష్ణమూర్తి** గారికి పాదాభివందనములు. నన్ను శిష్యునిగా ఆదరించి యథాశక్తి ప్రత్యక్ష పరోక్ష శిక్షణనిచ్చిన సంగీత గురువులు **శ్రీ డి. పశుపతి**గారు, పద్మవిభూషణ్ **డా॥ మంగళంపల్లి బాలమురళీకృష్ణ**గారు, **ఎం.ఎస్.బాలసుబ్రహ్మణ్యశర్మ** గారలకు వినయపూర్వక సాష్టాంగ ప్రణామాలు.

అన్నమాచార్య ప్రాజెక్టు వెనుబలంగావుంటూ అనేక విధాల ప్రోత్సహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీకార్యనిర్వహణాధికారి శ్రీ **అజేయ కల్లం**, ఐ.ఎ.యస్.గారికి; ఉద్యోగ నిర్వహణలో – దేశ విదేశాలలో వేలాది సంగీత (సంకీర్తన) కచేరీలు నిర్వహించే అవకాశం కల్పించి, నేను సంగీతం సమకూర్చిన వందలాది సంకీర్తనలను స్వరలిపితో ముద్రించి ప్రచురించి, ఆడియో రికార్డులుగా వెలువరించి, ఎంతోమంది యువ గాయనీ గాయకులకు ముఖతః నేర్పే సదవకాశాన్ని కల్పించిన అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ ''సహస్రావధాన సార్వభౌమ'' **డా॥ మేడసాని మోహన్**, ఎం.ఎ.,పి.హెచ్.డి., గారికి నా హృదయ పూర్వకమైన నమస్సుమాంజలులు. 1978 సం॥లో అన్నమాచార్య ప్రాజెక్టులో నాకు ఈ ఉద్యోగాన్ని ఇచ్చిన మహోదయులు, అప్పటి తి.తి.దే. శ్రీకార్యనిర్వహణాధికారి శ్రీమాన్ **పి.వి.ఆర్.కె.ప్రసాద్**, ఐ.ఎ.యస్., గారిని; అప్పటి ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ శ్రీ **కామిశెట్టి శ్రీనివాసులు శెట్టి**, ఎం.ఎ. గారిని – ఈ సమయంలో స్మరించడం, నా కృతజ్ఞతలు చెల్లించడం సముచితం.

అన్నమాచార్య ప్రాజెక్టు ఆవిర్భావ రజతోత్సవం సందర్భంగా 25 కొత్త (ఇతఃపూర్వం ఆడియో రికార్డ్‌కాని) అన్నమయ్య సంకీర్తనలకు సంగీతం సమకూర్చి – ''**అన్నమయ్య సంకీర్తన మహతి**'' పేరుతో స్వరలిపి సహితంగా అన్నమాచార్య ప్రాజెక్ట్ పక్షాన ప్రచురించడానికి అనుమతించిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకార్యనిర్వహణాధికారి **శ్రీ అజేయ కల్లం**, ఐ.ఎ.యస్., గారికి; ప్రాజెక్ట్ డైరెక్టర్ **డా॥ మేడసాని మోహన్**, ఎం.ఎ.పిహెచ్.డి., గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పుస్తకంలోని 25 సంకీర్తనలకు చక్కగా, సంక్షిప్తంగా భావ వివరణ వ్రాసి ఇచ్చిన మిత్రులు, సంస్కృత పండితులు **డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ**, ఎం.ఎ.పి.హెచ్.డి., గారికి, నా కృతజ్ఞతలు. పుస్తకం చివరన కొన్ని కఠిన పదాలకు అర్థాలు ఇచ్చాము. అవన్నీ సంస్కృతాంధ్ర పండితులు శ్రీమాన్ **సముద్రాల లక్ష్మణయ్య**గారు ప్రచురించిన ''**అన్నమాచార్య సంకీర్తనా మృతం**'' గ్రంథం నుండి; కీ.శే., ప్రసిద్ధ, సాహిత్య సంగీత కళానిధి శ్రీమాన్ **రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ**గారు సస్వరంగా ప్రకటించిన ''తాళ్ళపాక పాటలు'' గ్రంథం నుండి సేకరించినవి. వారిరువురికీ నా వినయపూర్వక కృతజ్ఞతాంజలులు. ఎవరెంత వివరించే ప్రయత్నంచేసినా – అన్నమయ్యే పలుచోట్ల చెప్పినట్లు – వినయ వివేకాలతో ''భావించి చూచితే'' తప్ప ఆ సంకీర్తనలోని లోతు తెలియదు అనే విషయం ఎవరూ మరువ కూడనిది.

నేను పరిశ్రమించే సంగీత సాహిత్య రంగాలతో యథోచిత సలహాలతో ఆత్మీయంగా మెలగే పెద్దలు **డా॥కె. సర్వోత్తమరావు,** ఎం.ఎ. పి.హెచ్.డి గారికి నా ప్రణామములు. నా వ్యాసంగంలో తమవంతు సహకారాన్ని హార్దికంగా అందిస్తూన్న మా శ్రీమతి **రాధకు,** శిష్యురాండ్రు – సోదరి శ్రీమతి **ఎన్.సి. శ్రీదేవికి,** శ్రీమతి **పి. శారదకు** నా ఆశీస్సులు. గత పాతికేళ్ళుగా ప్రాజెక్టు పక్షాన కొనసాగుతున్న అన్నమాచార్య సంకీర్తన ప్రచారయజ్ఞంలో నాకు సహకరిస్తున్న సహవ్రతులందరికీ నా హృదయ పూర్వక స్నేహాంజలి.

స్వరలిపి భాగాన్ని డి.టి.పి.లో అందంగా చేసి ఇచ్చిన అన్నపూర్ణ గ్రాఫిక్స్ వారికి, ఈ పుస్తకాన్ని కమనీయంగా అచ్చొత్తించి సకాలంలో అందించిన టి.టి.డి. ప్రెస్ మేనేజర్ శ్రీ **ఐ. పార్వతీశ్వరరావు** గారికి, ఇతర ప్రెస్ సిబ్బందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నాదప్రియులు, భక్తి నిరతులునైన మీ ఆదరణతో, ఆశీస్సులతో పల్లవించి గాయక ప్రసూనమైన నేను భవిష్యత్తులో మరింతగా కృషిచేసి నా సంగీత సుమ సౌరభాన్ని మీకందించే శక్తి నిమ్మని సర్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వరుని ప్రియభక్త శిఖామణి అన్నమయ్యనే అర్థిస్తూ –

మీ ఆశీఃపాత్రుడు

గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్

BS అన్నమయ్య సంకీర్తనా మాలిక - Balakrishnaprasad

విషయ సూచిక

	సంకీర్తన మొదలు	రాగం	తాళం	పుట
1.	చక్కని జాణ ఇన్నిట	శుద్ధధన్యాసి	ఆదితాళం	2
2.	జ్ఞానయజ్ఞ మీగతి	బృందావని	త్రిశ్రగతి	4
3.	కోరిన కోరికెలెల్ల	వాచస్పతి	ఆది	6
4.	నమో నమో దానవ వినాశ	తిలంగ్	త్రిశ్రగతి	8
5.	దిక్కు నీవే జీవులకు	సావేరి	మిశ్రచాపు	10
6.	ఇన్నిటా నొరయక	కమాస్	ఆది	12
7.	ఇన్నిటి మూలం బీశ్వరుడు	మలహరి	ఆది	14
8.	ఎంతమోహమో గాని	వరము	ఖండచాపు	16
9.	ఎంత వడేయ నిదే మమ్మా	భైరవి	ఆది	18
10.	ఎంత భాగ్యవంతుడవో	మోహన కల్యాణి	ఆది	20
11.	కడవరాదు హరి ఘనమాయ	ముఖారి	ఆది	22
12.	కనుగొనరే ఇరుగడ చెలులు	ముఖారి	ఆది	24
13.	నీవు నా సొమ్మువు	చక్రవాకం	త్రిశ్రనడ	26
14.	పొదలెె నిండు కళల	ఆనందభైరవి	ఆది (త్రిశ్రగతి)	28
15.	మంచి ముహూర్తమున	సురటి	మిశ్రచాపు	30
16.	మాధవ భూధవ	అభోగి	ఖండచాపు	32
17.	మునుల తపము నదే	హిందోళ	ఆది	34
18.	మోసమున మాయా	ముఖారి	ఖండచాపు	36
19.	రాముడు లోకాభిరాముడు	ఖరహరప్రియ	ఆది	38
20.	శరణువేడెద యజ్ఞసంభవ	హంసానంది	ఆది (త్రిశ్రనడ)	40
21.	శరణు శరణు రామచంద్ర	వలజి	ఆది	42
22.	అనాది జగమున కౌతుకము	సారంగ	ఆది	44
23.	ఆ రూపమునకే హరి	శుద్ధ సావేరి	ఆది	47
24.	ఎంత పరాక్రమము	బౌళిరామక్రియ	ఆది	50
25.	కందువ మీనిచ్చ కల్యాణమునకు	దేశ్	ఏకతాళం	53
	అనుబంధము	--	--	55

చక్కని జాణ ఇన్నిటా జవరాలు
చక్కెరబొమ్మ వంటిది జవరాలు.

కన్నుల తప్పకచూచి కప్పురాన నిన్నువేసి
సన్నసేసీ నదివో జవరాలు
వెన్నెలనవ్వులు నవ్వి వేడుక నీకు పుట్టించి
చన్నుల నొరసీ నిన్ను జవరాలు.

తెరమరగున నుండి తేనెగార మాటలాడి
సరివెనగీ నీతో జవరాలు
విరులు నీపై చల్లి వింత సేతలెల్లా చేసి
సరసములు నెరపీని జవరాలు.

తమకము నీకు రేచి దయపుట్ట సేవసేసి
సముకాన కొసరీని జవరాలు
అమర శ్రీవేంకటేశ అన్నిటా నీవుగూడగా
జమళిరతుల చొక్కీ జవరాలు.

సారాంశం

అలమేలుమంగ శృంగార రసాధి దేవతయై శ్రీ వేంకటేశ్వరుని పరవశపరుస్తున్నది. సర్వావయవ సౌందర్యంతో విరాజిల్లు చక్కెర బొమ్మ. తన కనులతో మనోహరంగా నిన్ను చూస్తున్నది. వెన్నెలవంటి నవ్వులతో తన చన్నులను నీపై ఒత్తుతున్నది. తేనెలూరుతున్న సరసపుమాటలతో, పుష్పాలతో నిన్ను ముంచెత్తుతూ, నీ సేవ చేయటంలో సిద్ధహస్తురాలై నీతో చేరి, రతి సుఖాతిశయాన్ని పొందుతున్నది-అని అన్నమయ్య కీర్తించాడు.

1.చక్కని జాణ ఇన్నిట

ప) ;,సాం నిపా మనిపమగససా। ;నిసాగమా। గాసా;;॥
;,చక్కని జా . ణఇ . న్నిటా। ;జవరా . ।లు ...॥

;,సాగనిసాగామ పా పనిమ। పా పనీసంమంగ। సనిపనిమపగమ॥ పనీ
;,చ క్కె రబొ మ్మ వంటి ది . । . జ వరా. . ।లు . . . . ॥. (చక్కని)

1చ) ;మనిపమగస ససాగ నీసా। ;నీసగామ। పగమపనిసంపా॥
; క . న్నులత . ష్పకచూ.చి ।;కప్పరాన। ని . న్నువే . . సి ॥

;పనిసంనిపనిమనిపమగమగస। ;గమాపనీ। సాం;;;;॥
;స . న్నసే . . సీ . నదివో ।;జవరా.।లు... ॥

;పనిమపగమప నీ సంగంనిసాం ।సంగంమంగ సనినిప। పనిసంగంగంనిసాం॥
;వె . న్నె లన . వ్వులు న. . వ్వి।వే . డుక నీ . . కు।పు.ట్టిం . .చీ ॥

;సంగంమంగంసాం నిగంసంనిప మగమ।పనీసంమంగంసంని।పనిమపగమసగ॥ మపని
;చ . .న్నుల నొరసీ . . ని . న్ను।జవరా .లు । . ॥ . . . (చ)

2చ) ;నిపమగస ససగగనిసా;।;నీసగామ।ప గమపనిసంపా॥
;తెర మరగుననుం . . డి;।;తే నెగార ।మా. టలా . .డి ॥

;పనిసంనిపని మనిపమగమగస। ;గమాపనీ। సాం;;;॥
;సరివె నగీ . నీ . తో . .।;జవరా.।లు...॥

;పని మపగమ పనీ సంగంనిసాం। ; సంగంమంగంసంని। పనిసాంగంనిసాం॥
;విరులునీ . పై . చ. . ల్లి ।;విం త సే .త ।లె . ల్లాజే. సి ॥

;సంగంమంగ సంగ నిగంసంనిపమగమ।పనీసంమంగంసంని।పనిమపగమసగ॥ మపని
;సరసములు . నెర పీ . . ని . . ।జవరా . .లు .। . .॥ . . .(చ)

3చ) ;మప మగసా సాసగానిసా।;,నిసగామ।పగమపనిసంపా॥
; త మ. కము నీ కురే .చి ।;.దయపుట్టి।సే . వసీ . . సి॥

;ప ని సంనిపనిమనిపమగమగస। ;గమాపనీ। సాం;;;॥
;సముకా . న. కొ సరీ . .ని . ।;జవరా.।లు;;; ॥

;పనిమపగమ పా నిసంగంనిసాం।;సంగంమంగంషని। పానిసంగంనిసాం॥
;అమరశ్రీ . . వేంకటే . . శ।;అ . న్నిటా . . ।నీవుగూ.డగా॥

;సంగ మంగంస గ నిగంసంనిపమగమ।పనీసమంగంసంని।పనిమపగమసగ। మపని
;జమ ఆరతుల చొ. క్కి . ।జవరా .లు। .। . .(చ)

జ్ఞానయజ్ఞ మీగతి మోక్షసాధనము
నానార్థములు నిన్నే నడపె మా గురుడు॥

అలరి దేహమనేటి యాగశాలలోన
బలువై అజ్ఞానపు పశువును బంధించి
కలసి వైరాగ్యపు కత్తులఁ గోసి కోసి
వెలయ జ్ఞానాగ్ని లో వేలిచె మాగురుడు॥

మొక్కుచు వైష్ణవులనే మునిసభ గూడపెట్టి
సొక్కుచు శ్రీపాదతీర్థ సోమపానమును నించి
చక్కగా సంకీర్తన సామగానము చేసి
యిక్కువతో యజ్ఞము సేయించెబో మాగురుడు

తదియ్యా గురుప్రసాదంపు పురోడాశ మిచ్చి
కొద దీర ద్వయమను కుండలంబులు బెట్టి
యెదలో శ్రీవేంకటేశు నిటు ప్రత్యక్షము చేసె
యిదివో స్వరూప దీక్ష యిచ్చెను మాగురుడు॥

సారాంశం

మోక్షసాధనమైన జ్ఞానయజ్ఞాన్ని అన్నమయ్యలో తన గురువు నెరపిన విధానం ఈ సంకీర్తనంలో వివరింపబడింది. దేహమనే యాగశాలలో బలమైన అజ్ఞానమనే పశువును కత్తితో వధించి జ్ఞానాగ్నిలో ఆహుతి చేశాడు ఆ గురుడు. శ్రీవైష్ణవులనే మునులసభలో వుంచి శ్రీపాదతీర్థమనే సోమపానమును అందించాడు. సంకీర్తనమనే సామగానం చేసి గురుప్రసాదమనే (హోమంలో వేల్చగా మిగిలినది) పురోడాశం ఇచ్చి;

శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే
శ్రీమతే నారాయణాయనమః

అనే మహామంత్రాలను (ద్వయం) రెండు కుండలాలుగా అందించి స్వరూపదీక్షనిచ్చి అన్నమయ్యను ధన్యుణ్ణి చేశాడట ఆ ''గురుడు.''

2. జ్ఞానయజ్ఞమీగతి

ప) రీ మ పా స నీ స ని ప మా రి మ ప మ రి స నీ స స సా ;।
జ్ఞా న య జ్ఞ మీ . . గ తి మో క్ష . సా . . ధ న ము।

రి మ ప ని నీ స సా నీ స సా రి మ రి సా నీ రి స ని ప మ రి।
నా . నా . ర్థ ము లు ని . న్నే న డ పె మా . గు రు డు . . . । (జ్ఞానయజ్ఞ)

1చ) మ ప పా మ ప ప ప పా పా మ ని ప మ రి మ మ ప పా ;।
అ ల రి దే . హ మ నే టి యా . గ శా . ల లో . న ;।

రి మ ప ని సా నీ స ని ప మా ని ప మ రి ప మ రి స సా ;।
బ లు పై . అ జ్ఞా . . న పు ప శు వు ను బం . ధిం చి .।

మ ప నీ నీ నీ నీ స స సా ; నీ స ప నీ స రి రి రీ రి ।
క లి సి పై రా . . గ్య పు . క . త్తు ల తో . సి కో సి।

మ రి సా స రి నీ స ని ప ని ప మ రీ రి మ ప ని మా ప మ రి స సా॥
వె ల య జ్ఞా . నా . గ్ని లో . . . వే . లి చె మా . . గు రు డు॥ (జ్ఞాన)

2చ) మా ప ప మ ప ప ప ప పా, ; ని ప మ రి మ ప ప పా ప॥
మొ క్కు చు పై . ష్ణ వు ల నే . . ము ని స భ గూ . డ బె ట్టి॥

మా ప నీ స రి నీ స ని పా మ మ ని ప మ రి స రి నీ సా సా॥
సొ క్కు చు శ్రీ . పా . ద తీ ర్థ సో . మ పా . న ము ను నిం చి॥

మా ప ప నీ నీ నీ స సా నీ స రి ప మ రి స స రి నీ సా సా॥
చ క్కగా . . సం కీ ర్త న సా . మ గా , న ము ను చే సి ॥

పా రి స స ని పా ని ప ప మ రి మ ప ని పా మ రీ మ రి రి స సా॥
ఇ క్కు వ తో . య జ్ఞ ము సే . యిం చె . టో . మా . గు రు డు॥ (జ్ఞా న)

3చ) ; మ పా ప మ పా ప పా ప ని ప మ రి మ మ ప ప పా ప॥
; త ది య్యు గు రు ప్ర సా దం . పు పు రో . డా . శ మి చ్చి॥

రి మ ప ని నీ ; స ని ప మ రి మ ప మ రి సా రి నీ సా సా॥
కొ ద దీ . ర . ద్వ య మ ను కుం డ . లం . బు లు బె ట్టి ॥

మ ప నీ నీ నీ స స స నీ స రి ప మ రి సా రి నీ సా సా॥
ఎ ద లో శ్రీ వేం . క టే . శు ని టు ప్ర త్య క్ష ము చే సె॥

నీ స సా , స నీ స ని పా మ ; మా ప ని మ ప మా రి స సా॥
ఇ ది వో స్వ రూ . ప దీ క్ష . ఇ చ్చె ను మా . గు రు డు॥ (జ్ఞాన)

ని = కాకలి నిషాదము

కోరిన కోరికె లెల్లా కొమ్మ యందె కలిగీని
చేరి కామయజ్ఞ మిట్టే సేయవయ్యా నీవు. (కోరిన)

సుదతి మోవి తేనెలు సోమపానము నీకు
పొదుపైన తమ్ములము పురోడాశము
మదన పరిభాషలు మంచి వేదమంత్రములు
అదె కామయజ్ఞము సేయవయ్యా నీవు. (కోరిన)

కలికి పయ్యద నీకు కప్పిన కృష్ణాజినము
నలువైన గుబ్బలు కనక పాత్రలు
కలసేటి సరసాలు కర్మ తంత్ర విభవాలు
చెలగి కామయజ్ఞము సేయవయ్యా నీవు. (కోరిన)

కామిని కాగిలి నీకు ఘనమైన యాగశాల
అముకొన్న చెమటలే అవబృథము
ఈమేరనే శ్రీవేంకటేశ నన్ను నేలితి
చేముంచి కామయజ్ఞము సేయవయ్యా నీవు (కోరిన)

సారాంశం

శ్రీ వేంకటపతికి అలమేలు మంగకు మధ్య సురతిని కామ యజ్ఞంగా అన్నమయ్య కీర్తించాడు. మంగమ్మ మోవితేనెలు సోమరసం. నమిలిన తాంబూలము పురోడాశము (హోమంలో వేల్చగా మిగిలిన ప్రసాదం). రతి పలుకులు వేదమంత్రములు. పయ్యెద–కృష్ణాజినము. కుచములు బంగారు పాత్రలు. కలిసి చేసే సరసాలు కర్మతంత్రాలు. కౌగిలి యాగశాల. రతి చెమటలు దీక్షాంతంలో చేసే మంగళస్నానం. అని కామయజ్ఞాన్ని ఆది దంపతుల మధ్య శృంగారక్రీడగా అభివర్ణించాడు.

3 . కోరిన కోరికె

ప) ;, సాససా సనిరిసానీ దా। ;దనిస నిద ప। పగామా, పా॥
;, కో రిన కో . రికె లె ల్లా। ;కొ . మ్మయందె। క లి గీ . ని॥

;, పనిదపమ గపమ గా రిసా। రీ గమపద నీ। నిదదాపా మప॥ దని
;, చే . . రి . కా, మ యజ్ఞమి। ట్టి సే . . . య। వ . . య్యా నీ . ॥ వు . (కోరిన)

1చ) ;ప దనిదా నిపదనిదపమగరి। గాగనిదపామ। గ పమగరిగసా॥
;సుదతిమోవితే . . నె . లు .।. సో . మపా. । నము. నీ . . కు॥

;, ధ నిసారిగద ప మగ రిగా।, మపదప దనిద। పా, మపదాప॥
;, పాదుపైనత . మ్ములము . . । . . పురో. డా శ। ము . . . . ॥

;, గ మపదనిసారీగాగా। రీ సరిగ రిసస। సనిరి స నీదా॥
;, మద నపరిభా . షలు। . మం చివే . ద। మంత్రము లు . ॥

దనీ సా, సాసనిరిసనిదపద। మప గమప దనీ। సా ;; మప॥ దని
అదె కా . మయ . జ్ఞ . ము . . । . . సే . యవ . । య్యా . నీ . ॥ వు . (కోరిన)

2చ) ;, పదనిదనిపదనిదపమగరి। గా గానిదపమ। గదపమగరిసా ॥
;, క లికిప . య్యా . ద . నీ . । కు క ష్పినకృ . । ష్ణా . . . జినము॥

;, సరిగారి గాపమగరిగా। గమపదనీదా। పా ;;; ॥
; , నలువైన గుబ్బ . లు . । కన కపా . త్ర । లు . . . ॥

;, గమపాద పదనిసారిగా। రీ సరిగ రిసస। నిరిసనీ , దా॥
;, క ల సేటి సర . సా . లు। . క . ర్మతం . త్ర । విభ . వా . లు॥

దనీసా సాస స నిరిస ని దపద। మప గమపదనీ। సా ;; మప॥ దని
చెలగి కామయ . జ్ఞ ము . . . । . సే . యవ . । య్యా నీ . ॥ వు . (కోరిన)

3చ) ;పదని దదనిపదనిదపమగరి। గా, ని ద పామ। గదపమగరిసా॥
;కా . మినికా . గి . లి . నీ . . । కు, ఘ నమైన । యా . గ శా . ల ॥

;ధా ని సారి గదపమగరిగా। ;గగానిదా। పా ;;;॥
;ఆముకొన్న చె . మ . ట . లె । ;అవబృథ । ము . . . ॥

;, గమపాదనీ, సరిగారి। సరిగరిసా సా। సనినిరిసనిదా॥
;, ఈ, మేరనే . శ్రీ . వేంక। టే . . . శ న । న్ను . నే . . లితి॥

;, దనిసా రి నిరిస నీ ద ప ద। మపగమపదాని। సా ;; మప॥ దని
;, చే . ముంచి కా . మయజ్ఞ ము . । . సే . యవ . । య్యా నీ . ॥ వు . (కోరిన)

నమో నమో దానవ వినాశ చక్రమా
సమర విజయమైన సర్వేశు చక్రమా ॥

అట్టి పదారు భుజాల నమరిన చక్రమా
పట్టిన ఆయుధమ్ముల బలుచక్రమా
నెట్టన మూడుకన్నుల నిలిచిన చక్రమా
రట్టుగా మన్నించవే మెఱయుచు చక్రమా ॥

ఆరయ నారుకోణాల నమరిన చక్రమా
ధారలు వేయిఁటి తోడి తగు చక్రమా
ఆరక మీదికి వెళ్ళే అగ్నిశిఖల చక్రమా
గారవాన నీ దాసులఁ గావవే చక్రమా ॥

రవిచంద్ర కోటి తేజరాశియైన చక్రమా
దివిజసేవితమైన దివ్యచక్రమా
తవిలి శ్రీ వేంకటేశు దక్షిణకర చక్రమా
యివల నీ దాసులము ఏలుకోవే చక్రమా ॥

సారాంశం

మూడు కన్నులతో, ఆరు కోణాలతో, పదహారు భుజాలతో, వెయ్యి అంచులతో అగ్ని శిఖలను వెదజల్లి రాక్షస సంహారం చేసేది సర్వేశ్వరుని సమర విజయమైన సుదర్శన చక్రము. కోటి సూర్య చంద్రకాంతులతో విలసిల్లుతూ, దేవతలచే సేవించబడుతూ, శ్రీ వేంకటేశ్వరుని కుడిచేతిని అలంకరించిన ఓ దివ్య చక్రమా! నీ దాసులమైన మమ్ము ఏలుకోవే! - అని అన్నమయ్య విన్నపం.

ప) ని̣సా మగా , గమపని గమాపనీనిసో , , , ,।
నమోన మో , దా. నవ వినా శచక్రమా . . .।

పప నిసమగ గససనీనీప సససా, మగామగాస।
సమరవి జయమై . . . న స . ర్వే. శుచ క్ర మా.। (నమో నమో)

1చ) మాపా, మపాపప పాపా మపమగమా నీపపా ,।
అ ట్టే .ప దారుబుజాల అమరిన చ క్ర మా.।

గామపా, ససనీ పామ గా; సని̣ సామగా ,।
ప ట్టిన. అ .యుధమ్ముల . బలుచక్ర మా .।

; గామపపనీనీ నీనీనీప గమపనిసాగనిసా,।
; నె ట్ట నమూడుకన్నుల. నిలిచినచక్ర మా.।

గామగాస నీపా గమ పస ని పా, గామగాస।
ర ట్టుగా . మన్నించవె మెరయుచు. చ క్ర మా.। (నమో నమో)

2చ) మపపప మపపపాపాప ;నీపమగ మానీపపా ,।
అ రయ అ . రుకోణాల ;అమరిన చ క్ర .మా.।

గామప సస నీ పమగమగసా; సని̣ సామగా ,।
ధా రలు వే . యిం.టితో . . డి . తగుచ క్ర మా.।

గామప పనీనీనీనీనీమ గామపనినిసాగనినిససా।
అ రక మీ. దికివె ళ్ళే అగ్నిశిఖలచక్ర . మా .।

గామగాసనీపాగ మ పసనీపా, గామగాస।
గా రవానదీదానుల కా. వవే. చ క్ర మా.। (నమో నమో)

3చ) గమపా ,పపానీగామ పసనీ ప మగమానీపా ,।
ర వి చం.ద్రకోటి తే జ రా. శియై . నచ క్రమా.।

గగమపనిసనీపమగసా సని̣ని̣సామగా, , , ,।
దివిజ సే . . విత మై. న ది. వ్యచక్ర మా . . .।

గగమపానీ ప నీ నీ నీమ గామపనినిసాగనిసా ,।
తివి లశ్రీ . వేం క టేశు ద క్షి ణకరచక్ర .మా .।

గగమ గాసనీప మగమ పసనీ పామగామగా స।
ఇ వల నీ . దానుల ము. ఏ . లుకో వెచ క్ర మా . । (నమో నమో)

నీ __ కైశికి నిషాదం

దిక్కు నీవే జీవులకు దేవసింహమా
తెక్కుల గద్దియ మీది దేవసింహమా ॥

సురలెల్లా కొలువగ సూర్యచంద్రుల కన్నుల
తిరమైన మహిమల దేవసింహమా
నిరతి ప్రహ్లాదుడు నీ ఎదుట నిలిచితే
తెరఁదీసితి మాయకు దేవసింహమా ॥

భుజములు ఉప్పొంగగాను పూచిన శంఖుచక్రాల
త్రిజగములు ఏలేటి దేవసింహమా
గజ భజింపుచు వచ్చి కాచుక నుతించేటి
ద్విజ ముని సంఘముల దేవసింహమా ॥

ముప్పిరి దాసులకెల్లా ముందు ముందే ఒసగేటి
తిప్పరాని వరముల దేవసింహమా
చిప్పిల అహోబలాన శ్రీ వేంకటాద్రి మీద
తెప్పల తేలేటియట్టి దేవసింహమా ॥

సారాంశం

అహోబలగిరి పైన శ్రీ వేంకటాద్రిపైన శ్రీహరి ఇచ్ఛానుసారం విహరించే దేవ సింహము, మాయాతీతుడు, మహామహిమాన్వితుడు. సూర్యచంద్రులు కన్నులుగా, శంఖచక్రములను దాల్చి; మునీశ్వరులు, బ్రాహ్మణోత్తములు, భక్త ప్రహ్లాదుడు ఎదురుగా నిలిచి స్తుతి చేస్తూండగా - విలాసంగా సింహాసనం మీద కూర్చొని ముల్లోకాలనూ పాలించుతూ, అసంఖ్యాకమైన తన భక్తులకు గొప్ప గొప్ప వరాలిస్తూన్న ఈ దేవసింహముగా కన్నులకు కట్టినట్లు శ్రీ వేంకటేశ్వరుని తన సంకీర్తనలో కీర్తించాడు అన్నమయ్య.

వ) సా రి మా మా । ప ద మ గ రి సా । ;, గ రి స ని̇ । ధ ఫ ధ సా సా ।
దిక్కు నీ వే । జీ . . వు ల కు । ;, దే . వ . । సిం . హ మా ।

సా రి మా మా । ప ప ద సా సా । ;, స ని ద మ । ప ద మ గ రి సా ।
తె క్కు ల గ । ద్దియ . మీ ది । ;, దే . వ . । సిం . హ . మా ।

చ) , ద మ గ రి సా । స ని ధ రి స రీ । సా రి మా మ మ । ప ద మ పా పా ।
, సు ర లె . ల్లా । కొ లు . వ . గా । సూ ర్య చం ద్రు ల । క . న్ను ల ।

ప దా సా , ని । ద పా పా ద మ । ;, రీ మా । పా ద సా సా ।
తి ర మై . న । మ హి మ ల . । ;, దే వ । సిం . హ మా ।

స స ని ద ప ద మ । పా ద సా సా । స ని ద రి స రీ । గ రీ రీ సా ।
ని ర . తి . ప్ర . । హ్లా . దు డు । నీ . . ఎ దు ట । ని లి చి తే ।

ప ప ద గ రి సా । ని దా మా దా । సా , స ని ద మ । ప ద మ గ రి సా ।
తె ర . తీ . సి । తి . మా య । కు . దే . వ . । సిం . హ . మా । (దిక్కు నీవే)

2చ) , ద మ గ రి సా । స ని ధ రి స రీ । సా రి మా మా । మ పా ద మ పా ।
, భు జ ము . లు । ప్రాం గ గా . ను । పూ ని న శం । ఖు చ క్రా . ల ।

ప దా సా స ని । ద పా పా ద మ । ; , రీ మా । పా ద సా సా ।
త్రి జ గ ము . । లే . లే టి . । ; , దే వ । సిం . హ మా ।

స స ని ద ప ద మ । ప ప ద సా సా । స ని ద రి స రీ । గ రీ రీ సా ।
గ జ . భ . జం । పు చు . వ చ్చి । కా . . చు . క । ను తిం చే టి ।

ప ప ద గ రి సా । స ని ద మా దా । సా , స ని ద మ । ప ద మ గ రి సా ।
ద్వి జ . ము . ని । సం . ఘ ము । ల . దే . వ . । సిం . హ . మా । (దిక్కు నీవే)

3చ) పా ద మా గ రి । స ని ధ రి స రీ । సా రి మా మా । ప ద మ పా పా ।
ము ప్పి రి దా . । సు ల . కె . ల్లా । ముం దు ముం దే । ఒ స . గే టి ।

పా ద సా స ని । ద పా పా ద మ । ; , రీ మా । పా ద సా సా ।
తి ప్ప రా ని . । వ ర ము ల . । ; , దే వ । సిం . హ మా ।

సా ని ద ప ద మ । పా ద సా సా । స ని ద రి స రీ । గా రి రీ సా ।
చి ప్పి ల , అ . । హో బ లా న । శ్రీ . . వేం క । టా ద్రి మీ ద ।

పా ద గ రి సా । స ని ద మా దా । సా , స ని ద మ । ప ద మ గ రి సా ।
తె ప్ప ల . తే । లే . టి య । ట్టి . దే . వ . । సిం హ . మా । (దిక్కు నీవే)

ఇన్నిటా నొరయక ఎఱుకేది
వెన్నుని కృపగా వెలసేది ॥

కోపము మతిలో కుందినపుడు వో
పాపము లన్నియుఁ బాసేది
తీపుల యాసలు తీరినపుడు వో
తాపత్రయములు తలఁగేది ॥

ఘన కర్మంబులు గడచినపుడు వో
వెనుకొను భవములు విడిచేది
మునుకొని ఇంద్రియములు వీడినఁబో
పనివడి విరక్తి బలిసేది ॥

ఆకటి రుచు లివి అణగినపుడు వో
చేకొని సుఖమును చెందేది
ఈకడ శ్రీ వేంకటేశ్వరు శరణము
పై కొనినఁబో బదికేది ॥

సారాంశం

జీవి క్రోధాన్ని విడనాడితేనే పాపరాశి పరిహ రింపబడుతుంది. ఆశాపాశములు తొలగించుకొంటేనే తాపత్రయం తొలగుతుంది. భారమైన కర్మలకు దూరమైనపుడే సంసార లంపటం నుండి బయట పడటం జరుగుతుంది. ఇంద్రియ సుఖాలను విడనాడినప్పుడే వైరాగ్యం వృద్ధి చెందుతుంది. ఆకటి రుచులు అణగారినపుడే సుఖం ప్రాప్తిస్తుంది. ఇవన్నీ శ్రీ వేంకటేశ్వరుని కృపతో మాత్రమే సాధించ గలుగుతాడు జీవి. కాబట్టి శ్రీ వేంకటేశ్వరుని శరణు పొందటం తప్ప మోక్షసాధనకు మరో మార్గం లేదని అన్నమాచార్యులు ప్రబోధించారు.

6. ఇన్నిటానొరయక

ప) ;, ని ర్ స నీ దా, ప ద ప మా । గా స మా గ మా । పా; ; ; ॥
;. ఇ . . న్నిట . నొ ర . య । క ఎ రు కే . । ది . . . ॥

; ప ద ప మ గ మ ప ద మ ప ద ని సా । ; మ గా ర్ సా । ని ర్ స ని ద ని ప ద ॥ మ ప ద
; వె . . న్నని కృ . ప . గా . . । ; వె ల సే . । ది . . . . . . ॥ . (ఇన్నిటా)

1చ) ; ప ద ప మ గ మ పా మా పా ; । ; ద స ని ద ని ప । దా నీ సా ; ॥
; కో . . ప ము . మ తి లో ; । ; కుం . ది న . । పు డు వో ॥

; ర్ సా ని దా పా ద ప మా గా సా । ; స మా గ మా । పా , మ ప దా ప ॥
; పా . ప ము ల . న్నియు । ; బా . సే . । ది . . ॥

; గ మా ని దా దా ని ప ద ని సా । ; స మా గ రీ । సా ర్ స ని ద ని సా , ॥
; తీ . పు ల యా . స . లు । ; తీ . ర న । పు . . డు . . వో . ॥

; దా ని స రీ ర్ ని ని ర్ స ని ద పా । ; ప ని ద ప మ గ మ । ద ప ద ని స ర్ సా ని ద ॥ మ ప ద
; తా . ప . త్ర . య . ము . లు । ; త ల . గే . । ది . . . ॥ . . (ఇ)

2చ) ; ప ద ప మ గ మ పా మా పా పా । ; ద స ని ద ని ప । దా నీ సా ; ॥
; ఘ న . క . ర్మం . బు లు । ; గ డ . చి న . । పు డు వో ; ॥

; ని ర్ స ని దా ; ప ద ప మ గా । మ స స మా గ మ । పా , మ ప దా ప ॥
; వె ను , కొ ను ; భ వ . ము లు । . వి డి చే . । ది . . . ॥

; గ మా ని దా దా ని ప ద ని సా । ; స మా గ రీ । సా ర్ స ని ద ని సా , ॥
; ము ను కొ ని ఇం . . ద్రి . యు । ; ము లు వీ . । డి . . న . . చో . ॥

; ద నీ స రీ ర్ ని ర్ స ని ద పా । ; ప ని ద ప మ గ మ । ద ప ద ని స ర్ సా ని ద ॥ మ ప ద
; ప ని వ డి వి . ర . . . క్తి । ; బ లి . సే . । ది . . ॥

3చ) ; ప ద ప మ గ మ పా పా పా పా । ; ద స ని ద ని ప । దా నీ సా ; ॥
; అ . . క టి . రు చు లి వి । ; అ ణ . గి న . । పు డు వో ; ॥

; ని ర్ స ని దా పా ద ప మ గ రీ గ ర్ సా । ; స మా గ మా । పా , మ ప దా ప ॥
; చే . . కొ ని సు . . ఖ . ము . ను । ; చెం దే . । ది . . ॥

; గ మా ని దా ద ని ప దా ని సా । సా మా గా రీ । సా ర్ స ని ద ని స సా ॥
; ఈ . క డ శ్రీ . . వేం . క । టే . శ్వ రు । శ . . ర . . ణ ము ॥

; ద నీ స రీ ర్ ని ర్ స ని ద పా । ; ప ని ద ప మ గ మ । ద ప ద ని స ర్ సా ని ద ॥ మ ప ద
; పై . కొ ని న . ను . బో . . । ; బ ది . కే . . । ది . . . . ॥ . (ఇన్నిటా)

ఇన్నిటి మూలం బీశ్వరు డాతని
మన్నన కొలదినె మలయుట గాక ॥

మాయమయమై మనియెడి జగమిది
చాయల నిందు నిజము గలదా
కాయము సుఖదుఃఖములకు పొత్తిది
రేయి పగలు ఒకరీతే కలదా ॥

దైవాధీనము తగు సంసారము
వావిరి జీవుల వసమౌనా
ధావతి మనసిది తన కర్మమూలము
వేవేలైనా విడువగ వశమా ॥

పంచేంద్రియముల పరగేటి బ్రతుకిది
చంచలంబు నిశ్చలమౌనా
ఎంచగ శ్రీ వేంకటేశ్వరు కృపతో
సంచయమైతే సతమౌ గాక ॥

సారాంశం

సమస్త విశ్వానికి మూలం శ్రీహరి. ఆ దేవదేవుని వల్లనే ఈ జగత్తు ఉన్నది. ఆయనే శాశ్వతుడు. మాయామయమైన ఈ ప్రపంచంలో ఏదీ వాస్తవమైనది కాదు. శరీరం సుఖ దుఃఖాలతో కూడినది. ఇవి రేయి పగలు వలె ఒకే రీతిగా వుండవు. పలు కర్మల వెంట పరుగుపెట్టేది మనస్సు. ఎన్నిసార్లు ఎంత ప్రయత్నించినా కర్మ మన వశం కాదు. మన బ్రతుకులు పంచేంద్రియములు ఆధీనంలోనివి.

కానీ - శ్రీ వేంకటేశ్వరుని కృప పొందగలిగితే ఈ సంసార సుఖ దుఃఖాలన్నిటినీ అధిగమించవచ్చునని అన్నమయ్య ప్రబోధించాడు.

మలహరి రాగం

7. ఇన్నిటిమూలం

ఆదితాళం

ప) ; స రీ మ మా మా గా రీ సా । ; , సా రి ధా । సా ; ; ; ॥ । ; , సా రి ధా । సా ; సా సా ॥
; ఇ . న్ని టి మూ . లం . । ; , జీ శ్వ రు । డు . . . ॥ 2వ సారి - । ; , జీ శ్వ రు । డీ . త ని ॥

; స రీ మ మా పా దా సా̇ సా̇ । ; స̇ దా ప మా । గా రీ ప మ గ రి ॥ సధ
; మ . న్న న తొ ల ది నె । ; మ ల యు ట । గా . క . . ॥ . . (ఇన్నిటి)

చ) ; మా , పా ద సా̇ సా̇ సా̇ ; । ; మ మా ప దా । సా̇ సా̇ సా̇ సా̇ ।
; మా , యా . మ య మై ; । ; మ ని యె డి । జ గ మి ది ।

; రి మా ప దా సా̇ ; సా̇ దా । సా̇ రీ̇ సా̇ దా । సా̇ ; ; ; ॥
; చా . య ల నిం . దు సు । ఖ ము క ల । దా . . . ॥

; స̇ రీ̇ స̇ దా ; ద దా దా , । సా̇ దా పా మా । పా ; పా పా ॥
; కా . య ము ; సు ఖ దు . । ఖ ము ల కు । పా . త్తి ది ॥

; స రీ మ పా దా సా̇ , స̇ సా̇ । ద స̇ రి̇ స̇ దా పా । మ ప ద ప మ గ రి స ॥ రిధ
; రే యి ప గ లు , ఒ క । రీ . . . తే . । గ . ల . దా . . . ॥ . . (ఇన్నిటి)

2చ) ; మా , పా ద సా̇ ; సా̇ సా̇ । ; మ మా పా ద । సా̇ ; సా̇ సా̇ ॥
; దై . వా . ధీ . న ము । ; త గు సం . । సా ; ర ము ॥

; రి మా ప దా సా̇ ; రీ̇ రీ̇ । ; స̇ రీ̇ స̇ రి̇ ద । సా̇ ; ; ; ॥
; వా . వి రి జీ . వు ల । . వ స మౌ . . । నా . . . ॥

; , సా̇ రి̇ సా̇ దా దా దా దా । స దా ప దా మా । పా ; పా పా ॥
; , ధా వ తి మ న సి ది । త న క . ర్మ । మూ . ల ము ॥

; స రీ మా , పా దా సా̇ ; । ద స̇ రి̇ స̇ దా పా । మ ప ద ప మ గ రి స ॥ రిధ
; వే . వే . లై . నా ; । వి . డు . వ గ । వ . శ . మా . ॥ . . (ఇన్నిటి)

3చ) ; మా , పా ద సా̇ సా̇ సా̇ సా̇ । ప ద మ పా , దా । సా̇ సా̇ సా̇ సా̇ ॥
; పం . చేం ద్రి య ము ల । ప ర . గే టి । బ్ర తు కి ది ॥

; , రీ మ పా ; దా సా̇ ; । సా̇ రీ̇ సా̇ దా । సా̇ ; ; ; ॥
; , చం చ లం . బు ని . । శ్చ ల మౌ . । నా . . . ॥

; , సా̇ రి̇ సా̇ దా , దా , దా । సా̇ దా పా మా । పా పా పా పా ॥
; , ఎం చ గ శ్రీ , వేం . క । టే . శ్వ రు । కృ ప యి ది ॥

; స రీ మ మా పా దా సా̇ ; । ద స̇ రి̇ స̇ దా పా । మ ప ద ప మ గ రి స ॥ రి ధ
; సం చ య మై . తే ; । స . త . మౌ . । గా . . . క . . . ॥ . (ఇన్నిటి)

ఎంత మోహమోగాని ఇతడు నీ మీదను
సంతతము బాయకిటు సరుస నున్నాడు ॥ (ఎంత)

పలుకవే పతితోడ పగడ వాతెరఁ దెరచి
చిలుకవే సెలవులను చిరునవ్వులు
మొలక సిగ్గులివేల మోనంబు లిక నేల
కలయికకు వచ్చి ఇదె కాచుకొన్నాడు ॥ (ఎంత)

కనుగొనవె ఒకమాటు కలువ కన్నుల ఇతని
పెనగవే కరములను ప్రియము చల్లి
పొనిగేటి తమకమేల పొసగి గుట్టిక నేల
నిను కదియు వేడుకను నిలుచున్నవాఁడు ॥ (ఎంత)

కొసరవే ఈవేళ కూరిములు సారెకును
విసరవే సణగు లిటు వేమారును
వెస రతుల మరగి శ్రీ వేంకటేశుడు గూడి
సుసరమున నీతోడ చొక్కుచున్నాడు ॥ (ఎంత)

సారాంశం

ముగ్ధనాయిక అలమేల్మంగను ఎనలేని మోహంతో సమీపించినాడు శ్రీ వేంకటపతి. కాని ఆమె బిడియంతో కనులు వాల్చి, సిగ్గుతో మౌనంగా వున్నది. మొలక సిగ్గులు వీడి, కలువ కన్నులతో శ్రీవారిని నిండార చూచి, చిరునవ్వుతో ఎఱ్ఱని పెదవులు విప్పి నోరారా పలుకరించి కూరిమితో శ్రీ వేంకటేశ్వరునితో రతుల తేలమని, తానే ఒక చెలియై అన్నమాచార్యులు అలమేల్మంగకు బోధిస్తున్నారు.

8. ఎంత మోహమో

ప)　;, గా మ ద ని గ స̇ । ని ద మా మ గ గ స సా । ; స మా గ స ని̣ ధ̣ా । ధ̣ ని̣ స గ నీ̣ సా ; ।
;, ఎం త మో . . । హ . మో గా . . . ని । ; ఇ త డు నీ . . । మీ . . . ద ను ; ।

;, నీ̣ స గా మా । దా ; దా నీ దా । ; స̇ నీ ద మా ; । గ మ ని ని ద ద మ మ గ గ ॥ స సా
;, సం త త ము । బా . య కి టు । . స రు స ను . । న్నా . డు . ॥ .　(ఎంత)

1చ)　; స గా స మా ; । ని ద మ గ మా ; మా । ; స గా మ దా ; । స̇ ని ద మ ద ని సా̇ సా̇ ।
; ప లు క వే ; । ప . తి . తో . డ । ; ప గ డ వా . । తె . ర . దె . ర చి ।

; ద నీ స̇ నీ ॥, ద । మ ద ని ద మ గ సా̇ సా̇ । ; గ మా దా . నీ । సా̇ ; ; ; ; ; ।
; చి లు క వే . . । సె . ల . వు . ల ను । . చి రు న . వ్వు । లు . . . . . ।

; ని దా మా , మ ద । గా మా ద ని సా̇ సా̇ । ; స̇ మ̇ గ̇ స̇ ని ద మా । దా నీ సా̇ ; సా̇ ।
; మొ ల క . సి . । గ్గు ల వే . . ల । . మో . నం . బు । లి క నే . ల ।

; ద నీ స̇ గ గ నీ । సా̇ , సా̇ , సా̇ సా̇ । ; ద నీ గ̇ స̇ ని ద మా । గ మ ని ని ద ద మ మ గ గ ॥ స సా
; క ల యి క కు । వ చ్చి . ఇ దె । . కా . చు . కొ . . । న్నా . . . డు . ॥ .　(ఎ)

2చ)　; స సా మ మా మా । ని ద మ గ మా ; మా । ; స గా మ దా ; । స̇ ని ద మ ద ని సా̇ సా̇ ।
; క ను గొ న వె । ఒ . క . మా . టు । . క లు వ క . । న్ను . ల . ఇ . త ని ।

; ద నీ స̇ నీ , ద । మ ద ని ద మ గ సా సా । ; గ మా ద ని స̇ ద స̇ । నీ సా̇ ; ; ; ।
. పె న గ వే . . । క . ర . ము . ల ను । . ప్రి య ము చ . . . । ల్లి . . . . ।

; ని దా మా , మా । గ మా ద నీ సా̇ సా̇ । ; స̇ మ̇ గ̇ స̇ ని ద మా । దా నీ సా̇ ; సా̇ ।
; పొ ని గే . టి । త మ క మే . ల । . పొ స . గి గు । ట్టి క నే . ల ।

; ద నీ స̇ గ గ నీ । సా̇ ; సా̇ సా̇ సా̇ । నీ ని గ స̇ ని ద మ మా । గ మ ని ని ద ద మ మ గ గ । స సా
; ని ను క ది . యు । వే . డు క ను । . ని లు . చు . న్న । వా డు . । . . (ఎ)

3చ)　; స గా స మా ; । ని ద మ గ మా ; మా । ; స గా మ దా దా । స̇ ని ద మ ద ని సా̇ సా̇ ।
; కొ స ర వే . । ఈ . . వే . ళ । . కూ రి ము లు । సొ . . . రె . కు ను ।

; ద నీ స̇ నీ , ద । మ ద ని ద మ గ సా సా । ; గ మా దా , నీ । సా̇ . . . . ।
. వి స ర వే . . । స . ణ . గు . లి టు । ; వే . మా . రు । ను ।

; ని దా మ మా మ ద । గా మా ద ని సా̇ సా̇ । ;, స̇ మ̇ గ̇ స̇ ని ద మ । దా ని స̇ ని సా̇ ; సా̇ ।
. వె స ర తు ల . । మ ర గి . . శ్రీ । . . వేం . క టే . । శు డు . గూ . డి ।

; ద నీ స̇ గా స̇ ని । సా̇ ; సా̇ ; స̇ ద । ;, దా ని దా మా । గ మ ని ని ద ద మ మ గ గ ॥ స సా
. సు స ర ము న . । నీ తో . డ . । . . చొ క్కు చు । న్నా . . డు . ॥ . . (ఎ)

(ఈ సంకీర్తనము లలితగీతం లాగా పాడుకొనుటకు వీలుగా, చతుశ్రుతి దైవతము తో కూడిన హిందోళ రాగములో స్వరపరచబడినది)

ఎంత వ కేయ నిదే మమ్మా
దొంతి రతులకు నెదురు చూచీని ॥

అలికులవేణి అంబుజపాణి
కలికి మగువ రాఁ గదవమ్మా
మలయజగంధి మదన విలాసిని
కలయికలకు పతి కాచుకున్నాడు ॥

సామజగమనా చక్కెర బొమ్మా
కామినీ ఇక రాఁగదవమ్మా
భూమాతిలకమా పసిడి సలాకా
నీ మగడదివో నిలుచుకున్నాడు ॥

ఒడికపు నెలతా ఒప్పుల కుప్పా
కడఁకల సతి రాఁగదవమ్మా
గుడిఁగొని తెరలోఁ గూడె నిన్నపుడు
ఎడయక శ్రీ వేంకటేశుడున్నాడు ॥

సారాంశం

అలమేలు మంగమ్మ తుమ్మెదలవంటి కురులు కలది. పద్మములవంటి పాదములు కలది. మదన విలాసిని, మదగజయాన, చక్కెరబొమ్మ, నారీ రత్నము, మన్మథుని బంగారు బాణము, ఒప్పులకుప్ప - అని మంగమ్మ సౌందర్యాతిశయాన్ని కీర్తించి; ఆమెపై అనురక్తుడై వేంకటపతి దొంతిరతులకు నిరీక్షిస్తున్నాడని అన్నమయ్య పేర్కొన్నాడు.

9. ఎంత వడేయ

ప) ;రిగామపామా,గ రీ గస।సారీనీసా।రిగరిగసారీ॥
;ఎం త వ డే . .య-ని . ।దే . మ . ।మ్మా . . . . ॥
;రిగామపాదమపాదానీ ।;నిరిసనిదప।మగమగదపమగ॥రిస
;దొం తి ర తు . లకును।;ఎ . దు . రు .।చూ . . చీ . . .॥ని . ఎంతవడేయ. . .
;రిగామపాదమపాదానీ ।;గరిసనిదప।మగపమదపమగ॥రిస
;దొం తిర తుల . కును।;ఎ . దు . రు .।చూ . . చీ . . .॥ని . (ఎంత వడేయ)

1చ) ;మగారిగామా;మా;।;పమాగరీ।గామాపా;॥
;అ లికు ల వే ; ణి ;।;అం . బుజ।పా . ణి;॥
;దపామపాదానీసా;।;సానిదపా।మపమగరీగస॥
;క లి కి .మగువ;।;రా . గద ।వ . . .మ్మా .॥
;సనీద పామపదనీసా,।;రి సానిదా।నీసారిగరీ॥
;మలయజగం . . . ధి . ।;మదన వి।లా . సి . నీ॥
; సనీగ రీ సరిసనిదపదా।నీ సరిని దపా।సనిదపమగరీ॥గస
; కలయిక ల . కు . . . ప।తికా . .చుకు।న్నా . . డు . .॥. .(ఎంత వడేయ)

2చ) ;మగా రి గామాగామా; ।;,రీగమా।పాదమపా ;॥
;సా . మ జ గ మ న ;।;,చక్కెర ।బో . . మ్మ;॥
;పాదమపాదా,నిసాసా।;సానిదపా।మపమగరీగస॥
;కా . . మినీ . . ఇక ।;రా . గద ।వ . . .మ్మా .॥
;సనీద పామాపాదనిసా ।;రిసానిదా।నీసారిగరీ॥
;భా . మా . తి ల క .మా।;పసి డిన।లా . కా . .॥
;సనీగరీసరిసనిదపమప।దనిసరినిద పా।సనిదపమగరీ ॥గస
;నీ .మగడ .వి .వో . . .। . .నిలు .చుకు।న్నా . . డు . .॥. . (ఎంత)

3చ) ;మగారిగామాగామా;।;,రీ గమా।పా;దమపా॥
;ఒ డి కపు నె ల తా ;।;,ఒప్పుల ।కు .ప్పా . .॥
;దపామపాదానీ; సా।; సనీదపా।మపమగరీసా॥
;క డ క ల స తి; రా। ;గ దవ .।మ్మా . . .॥
;సనీదపామపదనిసా;।;రిసానిదా।నిసరిగ రీ ;॥
;గుడిగొనితె . ర .లో;।;కూ . డెని।న్ని . పు .డు;॥
;సనీ గ రీ సరిసని ద పదని।సారినిదాపా।సనిదపమగరీ॥గస
.ఎడయక శ్రీ . . . వెం . క .।టే .శుడు।న్నా . . డు . .॥. . (ఎంత)

ఎంత భాగ్యవంతుడవో ఈకె నీకు దేవులాయ
వింతలుగా నీకుగానే వెదకి తెచ్చితిని. (ఎంత)

అలివేణి జవరాలు అన్నిటాను చక్కనిది
చిలుక పలుకుల దీ చెలియ
కలిగె నీకు కన్నుల కలికి యీకె యొక్కతె
అలరి ఇట్టె పెండ్లి యాడుదువు రావయ్యా (ఎంత)

ఇందుముఖి కంబుకంటి ఇన్నిటా అందమైనది
చందన గంధి యీ సకియ
పొందుగా దొరకె నీకు పువ్వుబోణి యొక్కతె
అంది ఈకె నిట్టె పెండ్లి యాడుదువు రావయ్యా. (ఎంత)

జక్కువ చన్నుల లేమ చక్కెరబొమ్మ బిత్తరి
చొక్కపు సింగారాల దీ సుదతి
దక్కె శ్రీ వేంకటేశ యీ తరుణి నీకు నొకతె
అక్కుణతో ఇట్టే పెండ్లి యాడుదువు రావయ్యా. (ఎంత)

సారాంశం

అలమేలుమంగ సౌందర్యాతిశయాన్ని వర్ణిస్తున్న సంకీర్తన. చక్కని కురులు కల ఆ అతివ పలుకులు చిలుకపలుకులు. ఆమె కనులు మనోజ్ఞమైనవి. చంద్రుని వలె ముఖాన్ని, శంఖం వంటి కంఠాన్ని కల చందనగంధి చక్రవాకం వంటి పాలిండ్లుకల ఈ శృంగార యోగ్యురాలైన స్త్రీ, నేను వెదకి తెచ్చాను. నీవు ఈ భామను సంతోషముతో వివాహము చేసుకొమ్మని అన్నమయ్య ఆలపించిన విలక్షణమైన సంకీర్తన ఇది.

10. ఎంత భాగ్యవంతుడవో

ప) ;సా రిగాప దరిసనిదపదా। ;దసనిదపమ। గదపమగరిగా॥
;ఎంత భాగ్యవం.తుడవో. .। ;ఈ. కెనీ .కు ।దే . . వు లా. య॥

;గపదరి సనిద్రపపామగరిగరి। సనిధసారిగా। గదపమగరిసా॥
;వింతలుగా. నీ . . కుగా. నే.। . . వెదకి తె।చ్చి. తి . ని . .॥ (ఎంత)

1చ) గపాదా, దాపనిదపమగారీ। ;గనిదపామ। గరిగరిసా;।
అలివే .ణి జవ .రా . . లు।;అ .న్నిటాను।చ. క్కనిది.।

;సరీ గగదపమగరిసాసరి। గపదపాదా,। ;;;; ॥
;చిలుకప. లు. కు. లదీ .। . .చెలియ.।....॥

దసనిద్రపపాపామగదపమగరిగా। గ పాదాపాద। సా ససా,,,॥
కలి . గె . .నీకుక . .న్ను. ల।కలికి ఈకె। యొక్కతె...॥

దగరిసా,సాసనిదసనిద పమ।గా ప ద పదా,। గదపమగరిసని॥ ధా
అల .రి .ఇ ట్టి . . . .. పెం. డ్లి।యాడుదువు . .।రా. వ .య్యా . .॥. (ఎంత)

2చ) ;గాప ద దా। గ పదానిదప మగా। గనిదపాపా మ। గదపమగరిసా॥
;ఇందుముఖి। కం. బు కం. టి। ఇ .న్నిటా అంద।మై న ది॥

;సరీగగదపమగరిసా సరి। గపదపాదా,। ;;;;॥
;చం దన.గం . .. ధి ఈ .। . . సకియ.।....॥

;దసని దపమగదపమగరిగా। ;గాప దపద। సా సాసా;॥
;పొందుగా. . దొరకె . నీ .కు। .పువ్వుబో.డి। యొకతె .॥

దా గరీ సానిదాసనిదపామ ।గా ప ద ప దా,। గదపమగరిసని॥ ధా
అం దిఈకె నిట్టి . . పెండ్లి ।యాడుదువు . .।రా. వ . య్యా . .॥. (ఎంత)

3చ) ; గాపద పదస నిదాపమగరి। గా గానిద పమ। గరిసా ; సా॥
; ఇ క్కవచ. న్ను . లలే . . .।మ చక్కెరబో . । . .మ్మ. ఐ ॥

నిధ సారి గ గా గదపమగరిసరి। గపద పాదా,॥;;;;॥
త్త లిచొక్కపుసింగా . . రా .లదీ .। . . సుదతి .॥....॥

దాస సనిదపమ గదపమగరిగా। ;గపదపాద। సాసాసా;॥
దక్కెశ్రీ .వేం. క టే . . శఈ . ।.తరుణినీకు। నొకతె .॥

;దాగ రిసనిదాసనిదపామ। గా ప ద పదా,। గదపమగరిసని॥ ధా
;అక్కరతో. ని ట్టి .. పెండ్లి। యాడుదువు . .।రా. వ. య్యా . .॥ . (ఎంత)

కడవరాదు హరి ఘనమాయ, తెగి
విడువగరాదు వేసర రాదు ॥

చూపుల ఎదిటిది సోద్యం బైనది
పాపపుణ్యముల ప్రపంచము
తీపులు పుట్టించు దినదిన రుచులై
పూపల సంసార భోగములు ॥

మనసులోపలికి మర్మంబైనది
జనన మరణముల శరీరము
వెను వెనకఁ దిరుగు వెడలంపటమై
కనకపు టాసల కర్మములు ॥

తగు మోక్షమునకు తాపయ్యైన దిదె
నగి హరిఁ దలచిన నాలుకిది
వెగటు తీరె శ్రీ వేంకటపతియై
అగపడె నిపుడు పురాకృతము ॥

సారాంశం

అతిక్రమించలేని ఘనమైనది శ్రీహరి మాయ. అది తొలగించుకొనుటకు సాధ్యపడదని దుఃఖించరాదు. పాప పుణ్యాలతో నిండిన ఈ ప్రపంచము నానాటికి అనురక్తిని పుట్టిస్తుంది. జనన మరణాది క్లేశము కలిగినది ఈ శరీరము. కానీ దేహ సుఖానికై ఐశ్వర్యాన్ని ఆర్జించడానికి జీవుడు వెంపర్లాడుతున్నాడు.

మోక్షానికి మూలమైన హరినామాన్ని నాలుకతో కీర్తిస్తే, సంసారం పట్ల వెగటు పుట్టి వేంకటపతి అనుగ్రహం సిద్ధిస్తుంది అని అన్నమయ్య ప్రబోధించాడు.

ప) ;ప దా స స ని ద ప ప మ గ రి సా। సా న గ రి స ని ధ। సా ; ; సా॥
;క డ వ రా . . . దు . . . హ। రి ఘ న . మా . । య . . తె॥

సా ధ సా రి మా మా ప మ గ రి గ స। ; రి మా ప మా। మ నీ ద దా ప॥
గి - వి డు వ గ రా . . దు . . . । ; వే . స ర । రా . . దు . ॥ (కడవరాదు)

1చ) ;,మా మ మా మ ప ద ప ప మ గ రి। గ స స రీ ని ధా। సా , రి మా మా॥
;,చూ పు ల యె . ది . టి . ది .। . . సో . ద్యం। బై . . న ది ॥

;రి మ రి మ పా ; పా మా ప మ గ రి। సా రి మ రీ మా। పా ; ; ; ॥
;పా . ప పు . ణ్య ము . . ల .। ప్ర పం . చ । ము . . .॥

;స నీ ద పా మా పా ద ప మ గ రి స। రి మ ప నీ ద మా। పా దా సా ;॥
;తీ . పు లు వు . ట్టిం . . చు। . . ది న ది న । రు చు లై ;॥

;ద సా రి మ గ రి స రి స ని ద పా పా। ద మ రి మా ప దా । సా , ని ద ప మ గ॥ రి స
;పూ . ప . ల . సం . . సా . ర । . . భో . గ ము। లు . . . . .॥ . . (కడవరాదు)

2చ) ;మ మా మ మ ప ద ప ప మ గ రి రీ। గ స స రీ ని ధా। సా , రి మా మా॥
;మ న సు లో . . . ప . లి . కి । . మ . ర్మం । బై న ది॥

;రి మ రి మ పా పా పా మా ప మ గ రి। సా రి మ రీ మా। పా ; ; ; ॥
;జ న . న మ ర ణ ము . . ల .। శ రీ . ర । ము . . .॥

;స నీ ద పా మా పా ద ప మ గ రి స। రి మ ప నీ ద మా। పా దా సా ;॥
;వె ను వె న క తి . . రు . గు .। . వె డ లం .। ప ట మై ;॥

;ద సా రి మ్మ గ రి స రి స ని దా పా। ద మ రి మా ప దా । సా , ని ద ప మ గ॥ రి స
;క న క . పు . టా . స ల। . క . ర్మ ము। లు . . . . .॥ . . (కడవరాదు)

3చ) ;మ మా మా , మ ప ద ప ప మ గ రి। గ స స రి నీ ద సా । , రి మా మా మా॥
; త గు మో , క్ష . ము . న . కు .। . . తా . ప యై। . . న ది దె ॥

;రి మా రి మా పా పా మా ప మ గ రి। గ స రీ మ రి మా। పా ; ; ;॥
; న గి హ రి ద ల చి . . న .। . . నా . లు కి । ది . . .॥

;స నీ ద ప ద మ ప ద ప ప మ గ రి। గ స స రీ మ పా। నీ దా సా ;॥
;వె గ టు తీ . . . రె . శ్రీ . . .। . . వేం క ట। ప తి యై ;॥

;ద సా రి మ గ రి స రి స ని దా పా। రీ , మ పా దా। సా , ని ద ప మ గ॥ రి స
;అ గ ప . డె . ని . పు . డు పు। రా . . కృ త। ము . . . . .॥ . (కడవరాదు)

కనుగొనరే ఇరుగడ చెలులూ
పనివడి ఇవి ఏర్పరచగ గలరా ॥

ముదితనవ్వులును మొగిఁ బతికాంతులు
గుదిగొని ఇరుదెస కూడగను
ఇది దిన మిది రే యిపుడని ఎఱుఁగక
ముదముల చెమటల మునిగిరి తాము ॥

కలికి కోరికలు కాంతుని యాసలు
కలసెను మనసుల కవులవిసి
తలపుల నివియే తడబడఁ జేయగ
నిలువున నూరకె నివ్వెరగైరి ॥

అతివ నేరుపులు అటు శ్రీవేంకట-
పతి రతుల నొకట బలుసుకొని
చతురతనంబుల సందడి సేయగ
ఇతవగు కాగిట ఎడమీరైరి ॥

సారాంశం

శ్రీ వేంకటపతి తన దేవేరితో సాగించిన దివ్య శృంగార క్రీడను ఈ శృంగార సంకీర్తనంలో వర్ణించాడు అన్నమాచార్యులు. సతి నవ్వులు, కోరికలు, నేరుపులు శ్రీనివాసుని పరవశింపజేస్తున్నవి. గాఢంగా కౌగిలించుకొన్నందున వారు చెమటతో తడిసి తనిసి పోయినారు. ఆ సంతోషాతిరేకంలో వారికి - ఇది పగలు, ఇదిరేయి - అన్నవ్యత్యాసమే లేకపోయింది. ఇవన్నీ కనులారా చూడమని చెలులతో చెబుతున్నాడు - అన్నమాచార్యులు.

12. కనుగొనరే ఇరుగడ

ప)　; ప ద ప మ ప మ గ రి సా ; ధా । సా రి మా ప దా । పా ; ; ; ॥
; క ను . గొ న . రే . . . ఇ । రు గ డ చె లు । లు . . . ॥

; రి మా ప దా సా నీ దా పా । మా మా ప ని ద ప । మ ప ద ప మ గ రి స ॥ రి మ
; ప ని వ డి ఇ వి ప . । ర్వ ర చ . గ . । గ . ల . రా . . . ॥ . . (కనుగొనరే)

1చ)　; మ గా రి సా ; సా సా సా । ; రి ప మ గ రి సా । రీ ; రీ రీ ॥
; ము ది త న ; వ్వు లు ను । ; మొ గి . ప తి . । కాం తు లు ॥

; ప మా గ రీ ; మ పా ద సా । ; రి మా గ రీ । సా ; ; ; ॥
; గు ది గొ ని ; ఇ రు దె స । ; కూ . డ గ । ను . . . ॥

; ని దా స సా రీ గా సా రీ । రీ ప మ గ రి సా । నీ దా సా సా ॥
; ఇ ది ది న మి ది రే . । యి వు . డ . ని । ఎ రు గ క ॥

; ప దా స రీ సా నీ దా పా । ; మ మా ప ద ప । మ ప ద ప ప మ గ రి ॥ రి మ
; ము ద ము ల చె మ ట ల । ; ము ని గి రి . । తా . . . ము . . . ॥ . (కనుగొనరే)

2చ)　; మ గా రి సా ; సా సా సా । ; రి ప మ గ రి సా । రీ ; రీ రీ ॥
; క లి కి తో ; రి క లు । ; కాం . తు . ని । యా స లు ॥

; ప మా గ రీ ; మ పా ద సా । ; రి మా గ రీ । సా ; ; ; ॥
; క ల సె ను ; మ న సు ల । ; క వు ల వి । సి . . . ॥

; ని దా స సా రీ గా సా రీ । రీ ప మ గ రి సా । నీ దా సా సా ॥
; త ల పు ల ని వి యే . । త డ . బ . డ । జే . య గ ॥

; ప దా స రీ సా నీ దా పా । ; మా , ప ద ప । మ ప ద ప మ గ రి స ॥ రి మ
; ని లు వు న నూ . ర కె । ; ని . వ్వె ర . । గై . . . రి . . . ॥ . . (కనుగొనరే)

3చ)　; మ గా రి సా ; సా సా సా । ; రి ప మ గ రి సా । రీ ; రీ రీ ॥
; అ తి వ నే . రు పు లు । ; అ టు . శ్రీ . . । వేం . క ట ॥

; మ గా రి మా పా దా సా సా । ; రి మా గ రీ । సా ; ; ; ॥
; ప తి ర తు ల నొ క ట । ; బ లు ను కొ । ని . . . ॥

; ని దా స సా రీ గా సా రీ । ; రి ప మ గ రి సా । నీ దా సా సా ॥
; చ తు ర త నం . బు ల । ; సం . ద . డి । సే . య గ ॥

; ప దా స రీ సా నీ దా పా । ; మ మా ప ద ప । మ ప ద ప మ గ రి స ॥ రి మ
; ఇ త వ గు తా . గి ట । ; ఎ డ మీ . . । రై . . . రి . . ॥ (కనుగొనరే)

నీవు నా సొమ్మువు నేను నీ సొమ్ము
ఈవల నీవెపుడు మా ఇంట నుండ దగవా ॥

హరి నీరూపము నాకు ఆచార్యుడు మున్నె
కెరలి నాపాల నప్పగించినాడు
నరహరి నిను నే నన్యాయమున తెలియను
పొరc బడి నీ కెందుc బోc దగునా ॥

జనని నీదేవి లక్ష్మి జనకుc డవు నీవె
తనువులును ఆత్మబాంధవమ్ము నీవె
అనయము నేనెంత అపరాధినైనాను
పనివడి నీవు నన్ను పాయc దగునా ॥

బహు వేదములు నిన్ను భక్తవత్సలుడవని
సహజ బిరుదు భువిని చాటీని
ఇహమున శ్రీవేంకటేశ ఇది తలచైనా
విహితమై నాకడకు విచ్చేయవే ॥

సారాంశం

నీవు నాకు ధనము, నేను నీ సొత్తు. కాబట్టి ఎల్లప్పుడూ నీవు నా యింటనే వుండు. నీ దివ్యస్వరూపాన్ని విహితమైన రీతిలో ఆచార్యుని అనుగ్రహం వల్ల పొందాను. లక్ష్మీదేవి నాకు తల్లి. నీవు నా తండ్రివి, ఈ శరీరము, ఆత్మబంధువు కూడా నీవే. నేను ఎల్లప్పుడు తప్పులు చేస్తున్నాను. అయినా విడిచిపెట్టవద్దు. సమస్త వేదములు భక్తవత్సలుడవని నీ సహజ లక్షణాన్ని చాటుతున్నాయి. అందువల్ల ఓ వేంకటేశ్వరా! నాకడకు రమ్మని, ఆర్తిగా అన్నమయ్య చేసిన మనోనివేదనమే ఈ దివ్య సంకీర్తన.

13. నీవు నా సొమ్మువు

ప) గమప। మాగ। రిగరి । సా,। గమప। మాగ। రిమగరిగ । సా,।
నీ . వు। నా . । సొ. మ్మ। వు,। నే . ను। నీ . । సొ . . . । మ్ము।

సరిగ। మ పదప। దని స । ,సరి। నిరిస। నిదప। దనిస । ,,,।
ఈ. వ। ల నీ . . । వెవుడు। మా। ఇం ట। నుండ। తగవా। ,,,।

దనిరి । సనిద। పనిదాపమ। మమా। మపద । మాగ । రిమగరిగ। సా,।
ఈ. వ। లనీ. । వె. వుడు . । . మా। ఇం . ట। నుండ। త గ . వా .। . । (నీవు)

1చ) ని దపమ। మామా। మమ మ।, మా। మదపాపని। దాపమగా। రిమగ। రిగసా।
హరినీ . । . రూ । ప మునా।, కు । అ . . చా । . ర్యు. డు। ము . । న్నే . . ।

సరిగ।, గమ। పాద। గామ। పదని। పదప। పా,।,,,।
కెరలి।, నా . । పాలి। న ష్ట। గిం. చి। నా . . । డు.। . . . ।

గమప। దనిప। ద నిస।, సా। రిస ని । ద నిప। దనిరి । సా ,।
నరహ। రి . . । నిను నే।, న। న్యా. య। మున. । తెలియ। ను,।

;రి । సనిద। పనిద। పమమగ । (మ)దపని। దపమ। గమగ। రిగస।
;పా। రబడి। నీ . . । కెం . దు। దో . . । . దగు। నా . . । . . . । (నీవు)

2చ) నిదప। మమా। మామ। మామ। మదపాపని। దాపమ। గమగ। రిగస।
జనని। . నీ। దే వి। ల క్ష్మి। జ . నకు . । డ వు . । నీ . . । వె . . ।

సరి గ । గ గమ। పాద। గా మ। పదని । పదప। పా,।,,,।
తనువు। లును . । అత్మ। బాంధ। వ . మ్ము। నీ . . । వె. । . . . ।

గమప । దనిప। దనిస। సాస। రిసని। దనిప। దనిస।, సా।
అనయ। ము. . । నే . . । నెంత। అపరా। . . ధి। నై. నా।, ను।

;రి। సనిద। పనిద। పమమమ। దపని। ద పమ। గమగ। రిగస।
;ప। నివడి। నీ . వు। న . . న్ను। పా. . । యదగు। నా. . । . . . । (నీవు)

3చ) నిద పమ। మామ। మమమ।, మా। మాదప। పానిద। పమగ। రిగస।
బహువే . । . . ద। ములని । . న్ను । భ క్త . । వత్స . । లుడవ। ని . . ।

నస రి। గమా। పా,। ప గమ। పదని। పదప। పా,।,,,।
సహజ। జి రు। దు,। భువిని । చా . . । టీ . . । ని .। . . . ।

గమ ప । దనిప। దాని। సా,। సా,।, దప। దనిసా। సా।
ఇహ ము। నశ్రీ . । వేంక। టే. । శ ,।, ఇది। త లచై। నా।

సరి స। నిద। పనిద। పమమ। మాద। పని ద । పమగ। రిగస।
విహిత। మై. । నా. . । క ర కు। వి చ్చే। . . య। వే . । . . . । (నీవు)

పొదలె నిండుకళల పున్నమ నేడు
అదను తప్పక జాజరాడుదువు రావయ్యా ॥

జలజాక్షి మోమునను చంద్రోదయమాయ
నెలకొన్న నవ్వుల వెన్నెల గాసెను
కలికి కన్నుల నల్ల కలువలు వికసించె
అలరి ఈకెతో జాజరాడుదువు రావయ్యా ॥

ఎనసి జవ్వనమున నేతెంచె వసంతకాల
మొనరి మోవిఁ చిగురు లుప్పతిల్లెను
గొనకొన్న తురుమున కూడె తుమ్మిదమూక
అనుమానించక జాజ రాడుదువు రావయ్యా ॥

కుంకుమ చెమట చనుకొప్పెరల నిండుకొనె
కొంకక గోళ్ళ బుఱ్ఱటకొమ్ములాయెను
లంకెలై శ్రీ వేంకటేశ లలనతో కూడితివి
అంకెల నే పొద్దూ జాజ రాడుదువు రావయ్యా ॥

సారాంశం

నిండు కళలతో పున్నమి నేడు పరిపూర్ణత నొందింది. ఆ దీప్తిని పెంపొందిస్తూ జాజరాటకు రమ్మని శ్రీ వేంకటేశ్వరుని ఆహ్వానిస్తున్నాడు అన్నమాచార్యులు.

పద్మనయన శ్రీ అలమేల్మంగ ముఖమున చంద్రోదయం అయింది. ఆమె నవ్వులనే వెన్నెల కురుస్తున్న వేళ ఆమె కన్నులనే నల్ల కలువలు వికసించినవి. ఆమెకు కన్నుల పండువైన వసంతకాలం వంటి నిండైన యవ్వనం వచ్చింది. మోవి చిగురు తొడిగింది.

ఎఱ్ఱని కుంకుమతో కలిసిన చెమట కొబ్బెర దొన్నెల వంటి నిండు చన్నులపై అలముకొన్నది. విడదీయరాని అనుబంధం పెనవేసుకున్న అలమేలు మంగతో ఇప్పుడు జాజరాడుదువు గానివి రావయ్యా!

14. పొదలె నిండు కళల

ప) గ మ పా ; మా గ రి స ని । స మ గ రి గ స । సా ; ; ॥
పొ ద లె . నిం డు క ళ ల । పు . న్న మ నే . । డు . . ॥

2వ సంగతి
స గ రి గా మ పా ; గా మ । ప సం ని ద పా । ద ప మ గ రీ ॥ (ద ప ప మ గ రి) ॥
అ ద ను త ప్ప క . జా జ । రా . డు దు వు । రా . వ . య్యా ॥ (రా . వ . య్యా) ॥ పొదలె . . . . నేడు

1చ) ని స గ రి గ స సా స సా । ద ప ప మ గ రి । గ స సా ; ॥
జ ల జా . . క్షి మో ము న ను । చం ద్రో . ద య । మా . య . ॥

ని స మా , మ ప మ గ గ మ రి । గ గ మ ప మ మ । మా ; ; ॥
నె ల కొ న్న న . వ్వు ల వె . । న్నె ల గా . . సె । ను . . ॥

మ గ రి గా మ పా , పా మ । ప సం స ని ద ని । సం రిం సం సా , ॥
క లి కి క న్ను ల . న ల్ల । క లు వ లు వి క । సిం . చె . ॥

ప రిం సాం ని ద ప ప ద పా మ । గ మ పా ద ప మా ప మ । గ రి గ స సా ॥
అ ల రి ఈ . కె తో . జా జ । రా . డు దు . వు . । రా . వ . య్యా ॥ (పొదలె . . . . నేడు)

2చ) ; ని స గ రి గ స స స స స । ద ప ప మ గ రి । గ స స సా స ॥
; ఎ న సి . జ . వ్వ న ము న । నే . తెం . చె వ । సం త కా ల ॥

ని స మా ; ప మ గ గ మ రి । గా గ మ ప మ । మా ; ; ॥
మొ న రి . మో . వి చి గు రు । లు ప్ప తి . ల్లె । ను . . ॥

మ గ రీ , గ మ ప ప పా , । మ ప సాం సం ని । ద ని సం రీం సం ॥
గొ న కొ . న్న తు రు ము న . । కూ . డె తు . । మ్మి ద మూ . క ॥

ప రిం సాం ని ద ప ద పా , మ । గ మ పా ద ప మా ప మ । గ రి గ స సా ॥
అ ను మా నిం . చ క జా . జ । రా . డు దు . వు . । రా . వ . య్యా ॥ (పొదలె . . . . నేడు)

3చ) ని స గ రి గ స సా ; గ మ । ప ద పా మా ప మ గ రి । రి గ స స సా ॥
కుం కు మ చె మ ట . చ ను । కొ . . ప్పె . ర ల . । నిం డు కొ నె ॥

ని స మ మ ప మ గా గా మ రి । గా గ మ ప మ । మా ; ; ॥
కొం క క గో . ళ్ళే బు ళ్ళ ట । కొ మ్ము లా . యె । ను . . ॥

ప మ గ రి గ మ పా ప పా ప । మ ప సం స ని ద । ని సం రిం సం సా ॥
లం కె లై . శ్రీ . వేం క టే శ । ల ల న తో . . । కూ డి తి వి ॥

పా రిం సం ని ద ప ప ద పా మ । గ మ పా ద ప మా ప మ । గ రి గ స సా ॥
అం కె ల నే . పొ ద్దు జా జ । రా . డు దు . వు . . । రా . వ . య్యా ॥ (పొదలె . . . . నేడు)

(గ - అంతరగాంధారం - పై నున్నవన్నీ చ . దైవతములే)

మంచి ముహూర్తమున శ్రీమంతులిద్దరు
చంచల పూవుదండలు చాతుకొనే రదివో ॥

సొరిది పేరటాండ్లు సోబాన పాడగాను
హరియు సిరియు పెండ్లి యాడేరదే
తొరలి అంతటా దేవ దుందుభులు మొరయగ
గరిమ బాసికములు కట్టుకొనే రదివో ॥

మునులు మంగళాష్టకములు చదువుచుండగ
పెనగుచు సేసలు పెట్టేరదే
ఘనులు బ్రహ్మాదులు కట్నములు చదువగ
ఒనరి పెండ్లిపీటపై నున్నారదివో ॥

అమరాంగన లెల్లాను ఆరతు లియ్యగాను
కొమరార విడెలందుకొనే రదే
అమరి శ్రీ వేంకటేశు డలమేలు మంగఁ గూడి
క్రమముతో వరములు కరుణించే రదివో ॥

సారాంశం

అలమేల్మంగా వేంకటేశ్వరుల దివ్య కల్యాణ సంకీర్తనమిది. పేరంటాళ్ళు మంగళప్రదమైన గీతాలు పాడుతుండగా, దేవ దుందుభులు మార్మోగుతుండగా బాసికాలు కట్టుకున్నారు ఆ దివ్య దంపతులు. పెండ్లిపీటపై వున్న శ్రీహరి, సిరులకు బ్రహ్మాదులు కట్నాలు చదివిస్తూండగా, మునులు మంగళాష్టకాలు చదివిస్తూండగా శిరసులపై అక్షతలను దాల్చుకున్నారు. దేవకాంతలు ఆరతులిస్తున్నారు. నవదంపతులు తాంబూలాలు అందుకుంటున్నారు. ఈడుజోడైన నవదంపతులు కరుణతో వరములు గుప్పిస్తున్నారు. అని మధురంగా అన్నమయ్య గానం చేశాడు.

15. మంచిముహూర్తమున

ప) సా , సా సా । నిస నిద పా రి మ । ప ని ద ప మ మా మ ప । మ గ రి మ రీ సా ॥
మం చి ము । హూ ర్త . ము న . । శ్రీ . . మం తు . । రి . ద్ద రు ॥

ని సా రీ మ గ రీ । రి మ ప ప ని మ ప । మ పా నీ దా । ద నీ స రి సా ॥
చం చు . . లి । పూ . వు దం డ లు । చా . తు కొ । నే . ర ది వో ॥ (మంచి)

1చ) ప పా పా , రి । రి మ ప పా పా । రి మా ప స ని ద । మా గ రి మ రి స ॥
సొ రి ది . . । పే . ర టాం డ్లు । సో . బా . . న । పా డ గా . ను . ॥

ని సా రీ , మ । మ మ గ రి మ రి స । రి మా ప మ ప స ని ద । పా , , , , , ॥
హ రి యు , సి । రి యు . పెం డ్లి . । యా . డే . . ర . । దే . . . . . ॥

మ మ గ రీ రి మ । ప మ ప నీ దా । దా ని స స రీ మ గ । రి రి స సా సా ॥
తొ ర . లి అం . । త ట . దే వ । దుం . దు భు లు . . । మొ ర . య గ ॥

ద నీ సా రీ । (రి) ని సా ని ద పా । , మా మ గ రి మ । రి సా రి మ ప ని ద ని ॥
గ రి మ బా । సి క ము . లు । . క ట్టు . తొ . । నే . ర ది వో . . ॥ (మంచి)

2చ) ప పా పా , రి । రి మ రి మ ప ప ప ప । రి మా ప స ని ద । మా గ రి మ రి స ॥
ము ను లు . . । మం . గ ళా . ష్ట క । ము లు చ దు వు . । చుం డ . గ . ॥

ని సా రీ మా । మా గ రి మ రి స । , రీ మ గ రి మ । పా , , , , , , ॥
పె న గు చు । సే . స . లు . । పె ట్టే . . ర । దే ॥

మ మ గ రీ రి మ । ప మ ప నీ దా । , దా ని స రి మ । రి సా సా సా ॥
ఘ ను . లు బ్ర . । హ్మో . దు లు । . క ట్న ము లు . । చ దు వం గ ॥

